# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | రు. 72-00 | రు. 60-00 |
| 2. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | రు. 40-00 | రు. 30-00 |
| 3. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 50-00 | రు. 40-00 |
| 4. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | రు. 75-00 | రు. 60-00 |
| 5. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | రు. 116-00 | రు. 95-00 |
| 6. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావ | రు. 150-00 | రు. 130-00 |
| 7. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 40-00 | రు. 30-00 |
| 8. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 40-00 | రు. 30-00 |
| 9. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | రు. 150-00 | రు. 130-00 |
| 10. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | రు. 100-00 | రు. 80-00 |
| 11. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | రు. 80-00 | రు. 70-00 |
| 12. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 13. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 60-00 | రు. 50-00 |
| 14. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | రు. 100-00 | రు. 80-00 |
| 15. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 16. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | రు. 50-00 | రు. 40-00 |
| 17. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 18. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | రు. 150-00 | రు. 130-00 |
| 19. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | రు. 150-00 | రు. 130-00 |
| 20. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | రు. 50-00 | రు. 40-00 |
| 21. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 22. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | రు. 100-00 | రు. 80-00 |
| 23. | ఔనా...! *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | రు. 80-00 | రు. 70-00 |
| 24. | చంద్ర కార్టూన్లు | చంద్ర | రు. 120-00 | రు. 100-00 |
| 25. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | రు. 150-00 | రు. 130-00 |
| 26. | ఐసీసియు *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | రు. 100-00 | రు. 80-00 |
| 27. | వీరవిక్రమార్కము (అను) బొమ్మలు చెప్పిన కథలు | పాలెపు బుచ్చిరాజు | రు. 80-00 | రు.70-00 |
| 28. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | రు. 130-00 | రు. 110-00 |
| 29. | కథావాహిని - 2008 | 24 మంది రచయితలు | రు. 130-00 | రు. 110-00 |
| 30. | అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి | రు. 150-00 | రు. 130-00 |
| 31. | కథావాహిని - 2009 | 36 మంది రచయితలు | రు. 150-00 | రు. 130-00 |
| 32. | మా కుటుంబం *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | రు. 150-00 | రు. 130-00 |
| 33. | కోతి రాతలు *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | రు. 50-00 | రు. 40-00 |
| 34. | కథావాహిని - 2010 | 28 మంది రచయితలు | రు. 150-00 | రు. 130-00 |
| 35. | అగ్నిమాల *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | రు. 60-00 | రు. 50-00 |
| 36. | మృత్యులోయ *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | రు. 150-00 | రు. 130-00 |
| 37. | ది ఎపిడమిక్ - హెచ్‌వైడి వైరస్ *(నవల)* | డా. చిత్తర్వు మధు | రు. 120-00 | రు. 100-00 |
| 38. | కథావాహిని - 2011 | 21 మంది రచయితలు | రు. 120-00 | రు. 100-00 |
| 39. | తెలుగు కవుల అపరాధాలు | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | రు. 80-00 | రు. 70-00 |
| 40. | ఒకే ఒక్క మిథునం *(1/4 డెమిసైజు)(10 కాపీలు)* | శ్రీరమణ | రు. 400-00 | రు. 300-00 |
| 41. | కపాల దుర్గం *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | రు. 150-00 | రు. 130-00 |
| 42. | కథావాహిని - 2012 | 22 మంది రచయితలు | రు. 150-00 | రు. 130-00 |
| 43. | కుజుడి కోసం *(నాలుగో సహస్రాబ్ది నవల)* | డా. చిత్తర్వు మధు | రు. 150-00 | రు. 130-00 |
| 44. | అగ్రహారం కథలు | వేదుల సుభద్ర | రు. 200-00 | రు. 180-00 |
| 45. | మన ప్రాచీన చరిత్ర - ఒక కొత్త చూపు | కవన శర్మ | రు. 70-00 | రు. 60-00 |
| 46. | హంతకత్రయం *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | రు. 180-00 | రు. 160-00 |
| 47. | రామకాండం *(1/4 డెమి సైజు)* | కవన శర్మ | రు. 150-00 | రు. 130-00 |
| 48. | అజ్ఞాత శత్రువు *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | రు. 180-00 | రు. 160-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. TALPA SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్ముకు తోడు రిజిష్టర్డు పోస్టు ఖర్చు నిమిత్తం రూ.17/- అదనంగా జతచేసి ఎమ్.ఓ/ మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి కోరిన పుస్తకాలను రిజిష్టర్డు పోస్టులో పంపగలము. **V.P.P.** పద్ధతి లేదు.

DD to be drawn in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD'

వాహిని బుక్ ట్రస్ట్
"యద్భావం తద్భవతి"
విద్యానగర్ :: హైదరాబాద్ - 500044

సంపుటి : 12
సంచిక : 12
మార్చి : 2013

**244**

పేజీలు : 100
వెల : ₹ 25/-

ముఖచిత్రం : గురజాడ అప్పారావు :: చిత్రకారుడు : బాపు



చిరునామా : 1-9-286/2/ P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*



**సంపాదకీయం..... 5**

**ప్రత్యేక రచన :: గురజాడ కథలు-కథనకౌశలం**
**- డి.వెంకట్రామయ్య 40**

## కథలు

ఆహ్లాదకర కథ : భగ్నప్రేమికుడు
- యఱ్ఱంశెట్టి శాయి 14

ఆహ్లాదకర కథల పోటీలో బహుమతి పొందిన కథ
ఘనుడా భూసురుడేగెన్...
- 'అనామకుడు' 35

తీగ లాగితే... - సింహగిరి 47

ప్రహేళిక - కె. వరలక్ష్మి 52

డబ్బుతో కొనలేనిది - మాధవ్ దుర్భా 57

గౌతమి - 'శివాని' 69

అంతులేని పయనం
- శిరంశెట్టి కాంతారావు 76

సుఖాంతం
- పొత్తూరి విజయలక్ష్మి 82

## సీరియల్ రచనలు

శత్రుదేవోభవ - వసుంధర 11

బీనాదేవీయం - బీనాదేవి 50

సరిగంగ స్నానాలు - భాగవతుల రామారావు 19

ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 90

అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 93

## శీర్షికలు

ఉత్తర రచన 6

అమృతవర్షిణి - డా॥ కె.వి.రమణ 7

పజిలింగ్ పజిల్ - 244
నిర్వహణ : సుధామ 8

సాహితీ వైద్యం
- వసుంధర 63

## అక్కడక్కడక్కడా

బాపు కార్టూన్లు


**వచ్చే సంచికలో .....**
**ప్రత్యేక రచన :: వసుంధర**


The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్, హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***



16.12.99

MULLAPUDI VENKATARAMANA
2ND FLOOR 4 GREENWAYS RD. EXTN.
R. A. PURAM
CHENNAI 600 028
TEL. 493 7109

***అనుకోకుండా.......***

19వ సహస్రాబ్ది చిట్టచివరి రోజున పై ఉత్తరం అందుకోవడం జరిగింది. 'రచన'కు బాపురమణగారలు నూతన సహస్రాబ్ది సందర్భంగా అందించిన కానుక! – అనని పించింది. 'అమందానంద కందళిత హృదయార విందుండనై......' లాంటి భావన!

ఆసరికే 'రచన' నూతన సహస్రాబ్ది+జన్మదిన ప్రతిష్ఠాత్మక సంచిక తుదిమెరుగులు దిద్దుకుంటున్నది. మరో ముప్పయ్ రెండు పేజీలు పెంచి ఈ అపురూప రచనని కూడా రచనాభిమానులకు అందించగలగడం ఓ గొప్ప మధురానుభూతి! అప్పటికే ముఖచిత్రం తయారైపోవడంతో రమణగారి రచనను ముఖచిత్ర రచనగా మలచడం కుదిరింది కాదు.

ఆ అసంతృప్తి అలా ఉండిపోయింది ఇన్నేళ్లుగా! ఇప్పుడు బాపుగారు ఈ రచనకు ఒకటి కాదు – రెండు ముఖచిత్రాలు అందించి ఆనాటి అసంతృప్తిని మటు మాయం చేసేరు.

'రచన' నూతన సహస్రాబ్ది జన్మదిన ప్రతిష్ఠాత్మక సంచిక – 716 పేజీలతో – 960 గ్రాముల బరువుతో – ₹ 116/– వెలతో వెలువడి అపూర్వాదరణ పొందింది. ఇప్పటికీ ఆ సంచిక కాపీల కోసం రచనాభిమానులు అడుగుతున్నా అందజేయలేని అశక్తత!

ఏ పత్రిక వారైనా రమణగారి రచనను ప్రచురించడానికి తహతహలాడుతుంటారనడంలో అతిశయోక్తి ఎంతమాత్రమూ లేదు. అలాంటిది రమణగారే అయాచితంగా, చాలా ఏళ్ల తరువాత రాసిన, ఈ విలక్షణ రచనని 'రచన'కు పంపుతూ అలా వినమ్రతతో ఉత్తరం రాయడం వారి సంస్కారాన్ని తెలియజెప్తుంది. 'రచన' పట్ల వారి కున్న ఆపేక్ష అది!

రమణగారి రచనలన్నింటికీ చిత్రార్చన చేసినా వారి ఈ ఒక్క రచనను మాత్రమే బాపుగారు సంపూర్ణంగా అక్షరీకరించారు. ఓ అర డజను రేఖా చిత్రాలనూ అందిం చారు. దాన్ని యథాతథంగా ప్రచురించే మహద్భాగ్యం 'రచన'కు కలగజేసిన బాపురమణలకు ఆనాడు కృతజ్ఞతాభివందనాలు తెలియజేసుకోవడం జరిగింది. పన్నెండేళ్ల తరువాత ఈ రచన ఒక్కటే విడిగా చిన్న పుస్తకంగా తీసుకురావాలన్న తలంపు కలగడం, అందుకు బాపుగారు పచ్చజెండా ఊపడం చకచకా జరిగి పోయేయి.

దంపతులైన ప్రతి ఒక్కరూ రమణగారి ఈ 'శృంగార శాఖా చంక్రమణం' చదివి, ఆస్వాదించి అమందానంద కందళిత హృదయార విందులై ఇతర దంపతుల చేత కూడా చదివించి తీరాల్సిన రమణీయ రచన ఇది!

శాయి

**244**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# ఉత్తర రచన



'రచన' ప్రారంభ సంచిక ఒకటవ బైండుగా – తరువాత ప్రతి ఆరు నెలలకు ఒక బైండుగా చేయించిన నా స్వంత గ్రంధాలయంలోని 'రచన' బైండ్ల ఫొటో మీకు చూపించాలనిపించింది.

– కట్టుకోలు సుబ్బారెడ్డి (వుయ్యూరు)

*(మీ అభిమానానికీ, సాహితీప్రియత్వానికీ ఆనందం! మీబోటి రచనాభిమానుల అండదండలే 'రచన' సజావుగా వెలువడడానికి ముఖ్య కారణం! – సం॥*



**నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!**

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన), కవిగానే కన్నుమూస్తా (కవితలు) – నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. 'గుడి' నవల ఆధారంగా మంచి అభిరుచితో 'దేవస్థానం' చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. దాన్ని చూసిన ఓ మిత్రుడు 'సినిమా అంటూ తీస్తే ఇలాంటి సినిమానే తీయాలి' అన్నాడు. అదీ ఆ సినిమా స్థాయి!*

*ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. ఫిబ్రవరి, 2013 'రచన'లో ప్రచురింపబడిన –* **మనోరథం : దర్భా లక్ష్మీ అన్నపూర్ణ ; నేనింతే! : సౌమ్య నిట్టల –** *కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసే చెక్కులను కథారచయితలకు త్వరలో పంపడం జరుగుతుంది.*

– సంపాదకుడు

Statement about ownership and other particulars about Rachana Entinti Patrika

**FORM - IV (SEE RULE - 8)**

Place of Publication : Hyderabad
Periodicity of Publication : Monthly
Printers Name : Y.V.S.R.S. Sai
Whether Citizen of India : Yes
Address : 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44

Publisher's Name : Y.V.S.R.S. Sai
Whether Citizen of India : Yes
Address : 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44

Editor's Name : Y.V.S.R.S. Sai
Whether Citizen of India : Yes
Address : 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44

Names and Address of Individuals who own the News Papers and Partners or share holders holding more than one percent of the total capital. : Y.V.S.R.S. Sai, 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44

I, Y.V.S.R.S. Sai, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
Date : 01-03-2013 Signature of the Publisher.




Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.

# బీనాదేవీయం



బీనాదేవి



*(జనవరి సంచిక తరువాయి)*

**నా**కు ఎందుకో కళ్లు చెమర్చేయి.

తడి ఒత్తుకోవాలని కూడా అనిపించలేదు.

ఔను... నిజంగా పిచ్చిదాన్నే! లేకపోతే ఎప్పుడో కనుమరుగై పోయిన మనిషి కోసం ఏమిటీ తాపత్రయం?... నాలో నేనే ఊహించుకోవడం తప్ప అతను నాకు కనిపించడం అసాధ్యం అని తెలీదూ?

తెలుసు!

ఔను! ఆ మమకారాలు, అనుబంధాలు ఈ కథకి మూలం.

ఆ సరదాలు, సంతోషం డబ్బుతో రావు.

రోజుకొక దేవుడ్ని ఊరేగించే వారు. ప్రతి ఇంటి గుమ్మంలోను ఎవరో ఒకరు పళ్లెంలో బియ్యం, దీపం, దక్షిణ పట్టుకొని నిల్చునే వారు. పూజారి బియ్యం గోనెలోను, దీపం దివిటిలోను వేసి శఠగోపం పెట్టేవాడు.

సంక్రాంతినాడు ఇంటింటికీ పసుపు, కుంకం, ఖర్జూరం పంచేవాళ్లం.

సంక్రాంతి మర్నాటి నుండి చుట్టూ పక్కల పల్లెటూళ్లలో తీర్థాలు – పిల్లలందరం కబుర్లు చెప్పుకుంటూ నడిచి వెళ్లడం – రంగుల రాట్నం – పంచదార చిలకలు – ఇంటికొచ్చేక, "గాడిద ల్లారా! చీకటి పడకుండా రమ్మని చెప్తే వినిపించలేదా? ఏ పురుగో కుడితే! ఈసారి వెళ్లండి. కాళ్లు విరగ్గొడతాను" అని మా అమ్మమ్మ తిట్లు.

మా చిన్నతనం గడిచినంత హాయిగా సంతోషంగా ఇప్పటి తరానికి గడుస్తోందా?

'నాకున్నదంతా ఇచ్చేస్తాను. నా బాల్యం నా కిచ్చీ' అన్నాట్ట వెకనటికి ఓ మహానుభావుడు. స్వర్గం ఉందో లేదో నా బాల్యం నా కివ్వు – అని గజల్.

ఊరిలో వీథులు కులాల వారిగా ఉండేవి. బ్రాహ్మణ వీథి – వెలమ వీథి – కాపు వీథి వగైరా.

అయితే ఇప్పుడున్నంత కులాభిమానం అప్పుడు లేదు.

ఊరిలో ఎవరికి ఏ కష్టం వచ్చినా కులంతో నిమిత్తం లేకుండా అందరూ తలో చెయ్యి వేసేవారు.

మా వీథిలో అందరూ లాయర్లే! – ఒకరిద్దరు తప్ప. ఆ ఊరిలో ప్లీడరు నాని పంతులు(మా తాత)గారి పేరు తెలీని వాళ్లు లేరు.

ఎప్పుడో కొన్ని తరాలకి ముందు తమిళనాడు నుండి వలస వచ్చి అమలాపురం దగ్గర పేరూరు (పేరూరు ద్రావిళ్లు), యలమం చిలి దగ్గర దిమిలి, విశాఖపట్నం, బరంపురం – అలా చాలా చోట్ల సెటిలయ్యేరు.

మా తాత నాని పంతులుగారు అసలు పేరు భాగవతుల సూర్యనారాయణ పంతులు. ఆయనకి ఇద్దరే పిల్లలు – మా అమ్మ, నరసింగరావు. ఆయన గురించి కొంచెం చెప్తే, నేను పెరిగిన వాతావరణం తెలుస్తుంది.

ఆయనకి జ్యోతిష్యం, శకునాలు, మంచి ముహూర్తాలంటే విపరీతమైన నమ్మకం.



మా తాత నాని పంతులుగారు

మనం ఏదైనా చేద్దాం అనుకుంటే చాలు, "ఇప్పుడు వర్జ్యం ఉంది. ఆలోచించకు" అనేవారు.

ఆలోచనలు వర్జ్యం, దుర్ముహూర్తం చూసుకొని రావు. కాని ఆ మాటనే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన ప్రాక్టీసు చేసే రోజుల్లో ఇంటి నిండా జనం ఉండేవారుట. పూటా పాతిక విస్తళ్లు లేచేవిట (ఈ 'ట' కారాలు ఎందుకంటే ఇవన్నీ మా అమ్మమ్మ ఉవాచలు).

ఆవిడ మాటలే చెప్తాను.

"ఆ జనంలో ఓ జ్యోతిష్కుడు కూడా ఉండేవాడు. పేరు కవి కొండలు నారాయణమూర్తి. ఊరు అనకాపల్లి. మకాం నాని పంతులుగారిల్లు"

అయినా మీ తాతకి మరీ బుద్ధిలేదనుకో. మర్నాడు వాయిదా ఉన్న కేసు కట్టలు అతని ముందు పడేసి, "ఆ మునసబు ముండా కొడుకు ఏ కేసు చేస్తాడో చెప్ప"మనేవారు.

నువ్వు ఎప్పుడైనా – రోడ్డు పక్కన చెట్టు కింద ఒకడు చిలకని పెట్టుకొని కూర్చుంటాడు – వాడ్ని చూశావా?"

లేదన్నట్టు తలూపేను.

"లేకపోతే మాన్లే! వాడి పక్కన కొన్ని చీటీలు ఉంటాయి. మనం ఏదైనా ప్రశ్న వేస్తే వాడు ఆ చిలకని పంజరంలో నుండి వదుల్తాడు. అది వచ్చి ఆ కాయితాలన్నీ ముక్కుతో కోడి గెలికినట్టు గెలికి ఓ చీటీ పట్టుకుంటుంది. వాడు దాన్ని తీసి చదువుతాడు. అది మళ్లీ బుద్ధిగా పంజరంలోకి వెళ్లిపోతుంది. దాన్నే చిలక జోస్యం అంటారు. చాలామంది చెప్పించుకుంటారు. పాపం... వాడికదే బతుకుతెరువు"

"అంటే బ్రాహ్మరాక్షసుడి ప్రాణాలు చిలుకలో ఉన్నట్టు, మన జాతకం చిలక ముక్కులో ఉందన్నమాట" అన్నాను.

ఆవిడ నవ్వి, "ఏం మాటలు నేర్చేవే... అసలు సంగతి విను. ఆ నారాయణమూర్తి అన్నీ గెలికి ఒకటో, రెండో తీస్తాడు. అవే మీ తాత చదివేవారు"

"అంత బద్ధకవాఁ?"

"నువ్వెలా అనుకుంటే అలానే" అంది.

"ఇంతకీ ఆయన చెప్పినవి జరిగాయా?"

"ఏమో! నాకేం తెలుసే... నేనేం పట్టించుకునేదాన్ని కాను. అతను మీ తాతతో పాటే భోంచేసి, ఆయన కోర్టుకి వెళ్లేక, వీధరుగు మీద కూర్చుని అడిగిన వాళ్లకి ప్రశ్న భాగం చెప్పేవాడు. ఏమడుగుతారు నా మొహం? 'మా గేదె కనిపించలేదు', 'మా అబ్బాయి పరీక్ష పాసవుతాడా?' – ఇవే కదా! వీటికి జవాబులు రెండే! – 'ఔను', 'కాదు'. వాళ్లిచ్చిన డబ్బు అనకాపల్లిలో ఉన్న కుటుంబానికి పంపించేవాడు. అదీ బతకనేర్చినతనం అంటే"

"ఎన్నాళ్లున్నాడు?"

"మీ తాత హయాం ఉన్నంత వరకు నాకు చీర కొంటే వాళ్లా విడక్కూడా కొనే వారు మీ తాత. ఏమిటో అంత వెర్రి... వీళ్ల వంశంలోనే వేపకాయంత వెర్రి ఉందిట. ఈయన దగ్గర కొచ్చే సరికి వెలక్కాయంత అయింది"

"మరి నీ కొడుకు దగ్గరికి వచ్చేసరికి?" – అడిగాను.

ఆవిడ నా నెత్తిమీద మొట్టి, "ఏమో మరి. నీకే తెలియాలి" అంది.

ఎందుకు తెలీదూ? బాగానే తెలిసింది. కాకపోతే ఆ వెర్రి నాకు ఎక్కకుండా ఉంటే చాలు అనుకున్నాను.

మళ్లీ మా ఊరి దగ్గరకి వెళ్తాను.

అప్పుడు ఇన్ని రైళ్లు లేవు.

మద్రాస్ మెయిల్, జి.టి. ఎక్స్‌ప్రెస్, కొన్ని పాసింజర్లు. ఏదైనా అనకాపల్లి వెళ్లి ఎక్కాలి.

మరి బస్సులు?

"సర్లే. ఎందుకడుగుతావు? తాకాశి వాళ్లవి రెండో, మూడో బస్సులుండేవి. అవైనా బొగ్గు బస్సులు, ఇంజను నిండా బొగ్గు వేసి, అంటించి, కండక్టరు, డ్రైవరు రోడ్డు మీద చెట్టు కిందున్న బడ్డీ కొట్టు దగ్గర బీడీలు కాలుస్తూ కూర్చునేవారు. ఇంజను

వేడెక్కేక బైల్దేరడం"

"అదేమిటి అమ్మమ్మా! ఎవరైనా ఎక్కడికైనా వెళ్లాలంటే ఎలా మరి?"

"నీకన్నీ సందేహాలేనే బాబు! ఎవరైనా ఎందుకు వెళ్తారు? చుట్టరికాలు అన్నీ ఊళ్లో ఊళ్లోనే. ఆడపిల్లని ఏరు దాటి సంబంధం ఇచ్చేవారు కాదు. తెలిసిన కుటుంబాల్తోనే సంబంధాలు కలుపుకునే వారు. వాళ్ల సంగతి మనకీ, మన సంగతి వాళ్లకీ తెలుస్తుంది కదా!"

ఎంత గమ్మత్తు! అప్పుడు కేవలం మంచి, మర్యాద, కుటుంబం చూసేవారు. ఇప్పుడు ఏమీ తెలీకుండా సప్త సముద్రాలు దాటి ఇచ్చేస్తున్నారు. డబ్బు మహిమ!

"ఊళ్లో సంబంధాల్లేకపోతే?"

"ఏం తినేస్తున్నావే తల్లీ... పని చేసుకోనివ్వవు కదా! చుట్టుపక్క పల్లెటూళ్లు బోలెడున్నాయి. వాళ్లూ తెలుస్తారు. పిల్లని రెండెడ్ల బండిలో పంపిస్తారు. కొంచెం ఉన్న వాళ్లైతే మేనాలో పంపించేవారు. ఇహ ఆపవే బాబూ!" అని లేచి వెళ్లిపోయేది.

ఔను! మా ఫ్రెండ్ అక్క అత్తారిది పక్కనే ఉన్న కళ్లేపల్లి. ఆవిడ్ని మేనాలోనే పంపించేవారు.

మొగపిల్లలు ఎస్.ఎస్.ఎల్.సి. దాటి ఎవరూ చదివేవారు కాదు. లాయర్ల పిల్లలు మాత్రం విశాఖపట్నం వెళ్లి చదివేవారు.

నరసింగరావు ఇంటరు విశాఖపట్నం ఎ.వి.ఎన్. కాలేజ్‌లోనే చదివేరుట.

✪ ✪ ✪

"ఏమమ్మోయ్! సుందరమ్మా! నా గురించి నువ్వు చెప్పొద్దు. అయినా నీకేం తెలుసని? అంతా 'ట'కారాలే కదా! నీ 'ట'కారాల్తో జనాన్ని చంపకు. టి.వి. సీరియల్ లాగా ఇప్పుడో చిన్న బ్రేక్ తీసుకో. నేను చెప్తాను" – నరసింగరావు అడ్డుపడ్డాడు.

"ఓ.కె. తప్పకుండా! ఎవరి గురించి వాళ్లే చెప్తే బావుంటుంది. కాని బ్రేక్‌లో ఆడ్‌లు రావాలి కదా"

"రావు. ఇది కొత్తరకం సీరియల్. బ్రేక్‌లో మరో సీరియల్ వస్తుంది. నా బ్రేక్‌లో నువ్వు వస్తావు"

"అప్పుడుగాని జనం జుత్తు పీక్కోరు" – నవ్వేను.

"ఏమిటా నవ్వు? అప్పుడు నువ్వు చిన్నగుంటవి. నీకేం తెలుసు? పాపం! అలిసి పోయేవు కాని రెస్ట్ తీసుకో. నా పూనా విశేషాలు మా అమ్మకి మాత్రం ఏం తెలుసు?"

"సరే మహాశయా! చెప్పండి. వింటాను"

"నా ఇంటర్ అయిపోయేసరికి మీ బాబు బి.ఎల్., అయిపోయింది – మెడ్రాస్‌లో వెలగబెట్టేడులే! మా నాన్న 'ఇంక నేను ప్రాక్టీసు చెయ్యను – కిష్టప్పకి (మా నాన్న పేరు క్రిష్ణమూర్తి) అప్పగించేస్తాను' అని కాళ్లు చాపుకొని కూర్చున్నారు. మా అమ్మ గోల పెట్టేసింది. కుర్రాడి చదువు అయ్యేవరకైనా ప్రాక్టీసు చెయ్యమంది. అల్లుడు మంచివాడే కావచ్చు. కాని మన పిల్లల్ని చదివించ మనడం ఏం బావుంటుంది అని నచ్చచెప్పింది. ఆయన విన్లేదు"

"మీ వంశమే అంత. మొండితనం, మూర్ఖత్వం" – దెప్పేను.

"ఎప్పుడో జరిగిన దానికి ఇప్పుడెందుకు దెప్పడం? మా అమ్మకి మహాపౌరుషం. అల్లుడ్ని అడగాలంటే ఆత్మాభిమానం"

నన్ను పిల్చింది.

"ఒరే బుచ్చీ! ఈ ఊర్లో షావుకార్లంతా మీ నాన్న పార్టీలే. అంచేత ఇది తీసికెళ్లి విజయనగరంలో అమ్మిరా. నీ చదువు ఆగకూడదు" అని తన కాసులపేరు చేతిలో పెట్టింది.

నిజంగా నువ్వు నమ్మవు కాని సుందరం! నాకు అప్పుడు మాత్రం మా నాన్న మీద చాలా కోపం వచ్చింది. కాని ఏం చేస్తాను? ఆ కాసులపేరు నా చేతుల్తో నేనే అమ్మేను. ఆ డబ్బుతోనే ఎల్.ఎల్.బి., పూర్తయింది.






గొప్ప సరదాగా ఉండేదిలే! ఒక్కరోజు కూడా కాలేజీకి వెళ్లలేదు. పరీక్షల ముందు మాత్రం ఓ నెల రాత్రి, పగలు చదవడం... అంతే!

"పైగా అప్పుడు గాంధీగారి స్వతంత్ర్యోద్యమం మంచి ఊపులో ఉంది. మేమంతా గాంధేయవాదులం కదా! అప్పుడే గాంధీగార్ని పూనాలోనే ఆగాఖాన్ పాలెస్‌లో పెట్టేరు. ఇంకేవుంది? మా గ్యాంగ్ అందరం ఎలాగైనా గాంధీగార్ని చూడాలి అనుకున్నాం. ఆగాఖాన్ పాలెస్‌కి వెళ్లే గేట్లు ఎక్కడం... పోలీసులు మమ్మల్ని లాగేసి పొమ్మనడం. పైగా 'చిన్నవాళ్లు, బుద్ధిగా చదువుకోక ఎందుకీ వేషాలు?' అని క్లాసు పీకేవారు"

"ఔను మరీ, మీరక్కడికి వెళ్లింది చదువుకోవడానికా? గేట్లు ఎక్కడానికా?" – తిట్టేను.

"నీ మొహం. ఆ వయసు అటువంటిది. ఓసారి జైలుకి వెళ్లాలి. అదే మా కోరిక. మమ్మల్ని ఎవరూ లక్ష్యపెట్టలేదు. మేము గేట్లు పట్టుకొని వేలాడ్డం మానలేదు. వాళ్లకి విసుగొచ్చి తీసికెళ్లి పోలీసు స్టేషన్లో పడేశారు. ఎంత సంతోషించేమో! కాని మా సంతోషం ఎక్కువసేపు లేదు. పై అధికారి వచ్చి మాకో పెద్ద క్లాస్ పీకి పంపిం చేశాడు"

"అరెస్టు చేసి నాలుగు తన్నాల్సింది" అన్నాను.

"మేమూ అదే కావాలనుకున్నాం. బ్యాడ్‌లక్"

"ఇవన్నీ అమ్మమ్మకి తెలుసా?"

"నయం, చదువు మానిపించేసి ఏ డిగ్రీనో చదివించేది. మా నాన్నకి మాత్రం రహస్యంగా చెప్పేను. 'ఐ ఆమ్ ప్రౌడ్ ఆఫ్ యూ మై బాయ్' అన్నారు"

"మరే! ఈ కొడుక్కి తండ్రి కాదూ!"

"ఏం దెప్పుతావే అమ్మీ, మూడేళ్ల చదువుని మూడు పేజీల్లో చెప్పమంటే ఇదేం మూడు ముక్కలాటా?"

"హతోస్మీ, కొంపదీసి మూడేళ్ల చదువు మూడేళ్లు చెప్తారేమిటి నాథా?"

"భయపడకు నాథీ! క్లుప్తంగానే చెప్తాను. అప్పుడే గాంధీగారు 21 రోజుల నిరాహార దీక్ష ప్రారంభించేరు. బ్రిటిష్ వాళ్లకి అతను ఒక కొరకరాని కొయ్యగా తయారయేడు. అప్పుడు బ్రిటిష్ ప్రైమ్ మినిస్టర్ ఎవరనుకున్నావ్? చర్చిల్! అతను కాల్చే చుట్టలు మూరెడు పొడవుండేవి. గొప్ప మేధావిలే!"

నాకు నవ్వాగలేదు.

"ఎందులో? చుట్టలు కాల్చడంలోనా?"

"చాల్లే వేళాకోళం. వాటిని చుట్టలు అనరు. సిగార్స్ అంటారు"

"మరే. పాలికాపు కాలిస్తే చుట్ట, పాలకులు కాలిస్తే సిగార్"

"అమ్మడూ, నన్నంటావుగా? నువ్వు ప్రతి వాక్యానికీ అడ్డుపుల్ల వేస్తున్నావే! అఫ్‌కోర్స్ ఇలాటి పుల్లలని నేనేం లక్ష్యపెట్టనులే"

"మరో పుల్ల... మనం రాస్తున్నది మన కథా? లేక చరిత్రా?"

"మన కథతో చరిత్ర. నువ్వు అప్పటి సోషల్ కండిషన్స్ చెప్పేవు. నేను పొలిటికల్ కండిషన్స్ చెప్తాను. నీకు మాత్రం

రచయిత్రి కోరిక మేరకు, గత సంచికలో 'బీనాదేవీయం' అర్ధాంతరంగా ఆపివేయడంతో మేము అనేకానేకమంది పాఠకులకు, సహ రచయితలకు సంజాయిషీ చెప్పుకోవాల్సి వచ్చింది.

అందరికీ ఒకటే సమాధానం – 'మీరే వారిని అడిగి కారణం తెలుసుకోండి' అని. ఒక ప్రముఖ రచయిత్రిగారైతే 'మొత్తం స్క్రిప్టు లేకుండా మీరేదీ ప్రారంభించరుగదా' అని అన్నారు కూడా! నిజమే! మొత్తం స్క్రిప్టు అందిన మీదటే ప్రారంభించాము.

వారం రోజుల క్రితం బీనాదేవిగారే ఫోన్ చేసి, 'మార్చి నుంచి మళ్లీ మొదలుపెట్టగలరా?' అనడిగేరు.

'మీ అభీష్టం మేరకు ఆపేశాను. అలాగే మీరు కోరుతున్నట్లు మొదలెట్టాను కానీ మళ్లీ ఇలాంటి సంకట పరిస్థితి రానివ్వకూడదు. మరలా ఆపేయడం అన్న ప్రసక్తి రానే రాకూడదు' – అన్నది జవాబు.

ఇక మళ్లీ రెండో ఆలోచన ఉండదన్న బీనాదేవిగారి భరోసా మీద 'బీనాదేవీయం' పునః ప్రారంభిస్తున్నాం.

ఈ సందర్భంగా 20-02-2013 నాడు బీనాదేవిగారు పంపిన ఉత్తరాన్ని యధాతథంగా ఇక్కడ ప్రచురించడమైనది.

– సంపాదకుడు


Smt. BEENA DEVI

New Address :
Plot No. 11 ; Syndicate Bank Colony
West Maredpally
Secunderabad - 500 026
Phone : + 9959022881

102, Sri Nilaya Estate,
Nagarjuna Nagar Road,
Ameerpet, Hyderabad.
Phone : Res 296888, 247334

విఘ్నేశ్వరుడి పెళ్ళికి అన్ని విఘ్నాలు అన్నట్టు నా
బీనాదేవీయం మొదలెట్టేను. సంధి కొట్టింది. ఇంక కొట్టదు.
శాస్త్రిగారు రాసినట్టు ఈ ఇంటెనక ఇంక ఆగదు.
బీనాదేవి.

తెలిసి చచ్చిందేమిటి? తెలుసుకో... పనికొస్తావు"

"నా ఖర్మ కాని ఇప్పుడు నేను పనికొస్తేనేం, పనికిరాక పోతేనేం? చెప్పేవాడికి వినేవాడు లోకువ. కానీ మరి!"

"గాంధీగారి ఆరోగ్యం క్షీణించిపోతోంది. డెబ్బై నాలుగు ఏళ్లాయే! చర్చిల్‌కి గాంధీగారు చచ్చిపోవాలన్న కోరిక. అతను లేకపోతే ఇంక స్వాతంత్ర్యోద్యమం ఏవుంది? రోజూ అడిగే వాడుట 'గాంధీ ఇంకా చావలేదా?' అని"

"ఐ విల్ డై ఇన్ ఏ ఫ్రీ ఇండియా అన్న గాంధీగారి పట్టుదల. ముసలాడికి ఏం విల్‌పవర్ అనుకున్నావ్! అతను కోరినట్టే స్వతంత్రం వచ్చేకే చచ్చిపోయేడు. ఇంకా బతికి ఉండునేమో కాని మనమే చంపేసుకున్నాం. హు! ఏం మనుషులో! బ్రిటిష్ వాళ్లు మాత్రం అతను చావు ఖాయం అనుకొని, రహస్యంగా అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. రాత్రిపూట చందనం చక్కలు చేరేశారు. పురోహితుల్ని కూడా రెడీ చేశారు"

"ఓరి వాళ్ల అఘాయిత్యం పాడుగాను. ఇండియా మొత్తాన్ని శాసించగల వాడి చావు కోరతారా?"

"ఇంకా గమ్మత్తు విను. గాంధీగారి కోసం దాచిన ఆ గంధం చెక్కలు తరవాత అతని భార్య పోయినప్పుడు వాడేరుట. ఏమిటోస్మీ! దానే దానే పర్ లిఖా హై ఖానే వాలే కా నామ్! బూంద్ బూంద్ పర్ లిఖా హై పీనే వాలేకా నామ్!! హరి శిక్కే పర్ లిఖా హై పానే వాలాకా నామ్!!! ప్రతి బియ్యపు గింజ మీద తినేవాడి పేరు, ప్రతి చుక్క (నీటి చుక్కో, మందు చుక్కో) మీదా తాగేవాడి పేరు, ప్రతి రూపాయి మీద ఖర్చు పెట్టేవాడి పేరు ఉంటాయంటాడో మహానుభావుడు. బహుశా ప్రతి కర్ర మీద, ప్రతి పువ్వు మీద రాసి ఉంటుందేమో అవి ఎవరికి వాడాలో! జీవితం ఎంత విచిత్ర మైనదో చూశావా?" – నిట్టూర్చేడు.

"ఇప్పుడు మీకు జ్ఞానోదయం అయిందే అదే విచిత్రం. సరేగాని మీ చరిత్ర పాఠం అయిపోతే నేను మళ్లీ వెనక్కి వెళ్లాలి. కంటిన్యూటీ తెగిపోయింది. ఆఖరికి గంగిరెద్దు మీద కప్పే బొంతలా తయా రవుతుంది"

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*






బాపుగారు
సంపూర్ణంగా
అక్షరాభిషేకం
చేసిన

రమణగారి
ఏకైక
రచన
ఈ
శృంగార శాఖా చంక్రమణం
తొలిసారి

ఇంటింటిపత్రిక

జన్మదిన ప్రతిష్ఠాత్మక ప్రత్యేక
సంచిక (ఫిబ్రవరి, 2000) లో
ప్రచురితం!



దంపతులైన ప్రతి ఒక్కరూ ముళ్లపూడి వెంకట రమణగారి ఈ 'శృంగార శాఖా చంక్రమణం' చదివి, ఆస్వాదించి అమందానంద కందళిత హృదయారవిందులై ఇతర దంపతులచేత కూడా చదివించి తీరాల్సిన రమణీయ రచన ఇది! అందుకే ఈ పుస్తకం కావలసినవారు కనీసపక్షం 10 కాపీలు - కొనాలి - ఒకటి మీకూ, మిగిలిన తొమ్మిదీ మీ స్నేహితులకూ, బంధువులకూ బహూకరించడానికి!

10 కాపీలూ ₹500/-లకే లభ్యం! ఎమ్.ఓ./మల్టీసిటీ చెక్/డి.డి. ద్వారా ₹500/- పంపితే, ఖర్చులు భరించి, రిజిష్టర్డు పోస్టులో పంపబడగలవు. విపిపి పద్ధతి లేదు!

Cheque/DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "HYDERABAD"
and sent to : Vahini Book Trust, 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044